**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 15 శుక్రవారం, ఏప్రిల్ 19, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8

## కేసీఆర్ కుటుంబం జైలుకే: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**తెలంగాణను బీఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శ**

**కేసీఆర్ వద్ద ఆత్మగౌరవం తాకట్టు పెట్టుకున్న వాళ్లు మాపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహం**

**భువనగిరి పార్లమెంట్ పరిధిలో అసలు బీఆర్ఎస్, బీజేపీ లేవని వ్యాఖ్య**



బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలకు కేసీఆర్ కుటుంబం మొత్తం జైలుకు వెళ్లడం ఖాయమని కాంగ్రెస్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం మునుగోడులో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణను బీఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. కేసీఆర్ వద్ద ఆత్మగౌరవం తాకట్టు పెట్టుకున్న వాళ్లు మాపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో అసలు బీఆర్ఎస్, బీజేపీ లేవన్నారు.

## దుబాయ్‌లో భారీ వర్షాలు... హెల్ప్‌లైన్ నెంబర్లు విడుదల



భారీ వర్షాలతో దుబాయ్ అతలాకుతలమైంది. ఏడున్నర దశాబ్దాలుగా ఎన్నడూలేని భారీ వర్షాలు కురవడంతో జనజీవనం స్తంభించింది. వేలాదిమంది ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే ఉండిపోయారు. ఈ క్రమంలో దుబాయ్‌లో చిక్కుకున్న భారతీయుల కోసం అక్కడి దౌత్య కార్యాలయం హెల్ప్ లైన్ నెంబర్లను విడుదల చేసింది. దుబాయ్‌లో ఎవరైనా చిక్కుకుపోతే ౦971501205172, ౦971569950590, ౦971507347676, ౦971585754213 నెంబర్లకు ఫోన్ చేయవచ్చునని తెలిపింది. విమానాశ్రయంలో చిక్కుకుపోయిన ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు అధికారులతో మాట్లాడినట్లు తెలిపింది. అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. భారత్‌లోని తమ కుటుంబ సభ్యులతో ప్రయాణికులు మాట్లాడుకునేందుకు సదుపాయాలు కల్పించినట్లు తెలిపింది. దుబాయ్‌లో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఈ హెల్ప్ లైన్ నెంబర్లు కొనసాగుతాయని వెల్లడించింది.

### బీఆర్ఎస్ గెలిచే మొదటి సీటు సికింద్రాబాద్...

## కిషన్ రెడ్డి భయపడుతున్నారు: కేటీఆర్



తెలంగాణలో బీఆర్ఎస్ గెలిచే మొదటి సీటు సికింద్రాబాద్ అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక్కడి నుంచి పద్మారావు గౌడ్ మన పార్టీ తరఫున పోటీలో ఉండటంతో కిషన్ రెడ్డి ఆలోచనలో పడ్డారని పేర్కొన్నారు. యూసుఫ్‌గూడలో ఏర్పాటు చేసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీజేపీని ఢీకొట్టే శక్తి కాంగ్రెస్‌కు లేదన్నారు. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా ఉండి ఏం చేశారని నిలదీశారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలు అమలు చేశారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ వెంట నడిచిన సైనికుడు పద్మారావు అని ప్రశంసించారు. పద్మారావును చూసి కిషన్ రెడ్డి భయపడుతున్నారంటే మన గెలుపు ఖరారైనట్లే అన్నారు. బీజేపీ తీరు ఎలా ఉందంటే... మోదీ జేబులో ఉండాలి, లేదంటే జైలులో ఉండాలి అన్నట్లుగా దేశంలో పరిస్థితి మారిందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ హైదరాబాద్‌లో క్లీన్ స్వీప్ చేసిందని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఓడించింది బీఆర్ఎస్సే అన్నారు. బండి సంజయ్, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, సోయం బాపురావు, ధర్మపురి అర్వింద్‌లను ఓడించింది బీఆర్ఎస్ వారే అన్నారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లోనూ కిషన్ రెడ్డిని ఓడించేది మన పద్మారావే అన్నారు. కరోనా సమయంలో చాలామంది నాయకులు మంచి పనులు చేశారని, సీతాఫల్‌మండిలో పద్మారావు గౌడ్ రెండు రెండున్నర కోట్లు ఖర్చుపెట్టి అన్నదానాలు చేశారని తెలిపారు. కిషన్ రెడ్డి మాత్రం కుర్‌కురే ప్యాకెట్లు పంచాడని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కాళేశ్వరం లిఫ్టులు ప్రారంభిస్తే.. కిషన్‌రెడ్డి సీతాఫల్‌మండి స్టేషన్‌లో లిఫ్టులు ప్రారంభించారన్నారు. గుడిమల్కాపూర్‌లో సింటెక్స్ ట్యాంకులకు కిషన్ రెడ్డి కొబ్బరికాయలు కొడుతున్నారన్నారు. రాముడు బీజేపీ పార్టీ కాదని... ఆయన అందరివాడు అని స్పష్టం చేశారు. రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదామని పిలుపునిచ్చారు.

# మోదీకి దక్షిణం గుర్తొచ్చింది

**ఓట్ల కోసమే ప్రధాని సౌత్ టూర్.. దక్షిణాదిని పదేళ్లు నిర్లక్ష్యం చేశారు**

**కేరళలో సీఎం పినరయ్ విజయన్‌తో మోదీ సమన్వయం**

**తెలంగాణలో 14 సీట్లు, కేరళలో 20 సీట్లు కాంగ్రెస్‌వే..**

**వయనాడ్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్: పదేళ్లు దక్షిణ భారతదేశాన్ని నిర్లక్ష్యం చేసిన ప్రధాని మోదీ ఇప్పుడు ఓట్ల కోసం వస్తే నమ్మేవారెవరూ లేరని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. సౌత్ ఇండియా కూడా భారత్‌లోనే ఉందనే విషయాన్ని ఇన్నాళ్లు మోదీ, బీజేపీ మరిచిపోయారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పోటీ చేస్తున్న కేరళలోని వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గంలో రేవంత్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ జాతీయ వార్తాసంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూను ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు. మోదీకి, బీజేపీకి రెండుసార్లు మోకా (అవకాశం) ఇచ్చినా, డోకా (మోసం) చేశారని ధ్వజమెత్తారు. ‘సౌత్ ఇండియా కూడా భారత్‌లోనే ఉంది. మరెందుకు ఇక్కడికి రాలేదు? బుల్లెట్ రైలు, క్రిఫ్ట్ సిటీ, సబర్మతి వంటి రివర్ ఫ్రంట్ ఎందుకు దక్షిణాదికి ఇవ్వలేదు. ఓట్ల కోసమే దక్షిణ భారత దేశాన్ని గుర్తు చేస్తున్నారు. దక్షిణాది వాళ్లు కూడా చదువుకున్నవాళ్లే. మాకు కూడా రాజకీయం తెలుసు’అని వ్యాఖ్యానించారు. ‘మోదీ దక్షిణ భారతదేశా న్ని బ్యాన్ చేశారు. దక్షిణ భారతానికి రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వలేదు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, హోం మంత్రి, రక్షణ శాఖ మంత్రి పదవులు ఇవ్వలేదు. ఆర్థిక కేటాయింపులు ఇవ్వలేదు. దక్షిణాదిలో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి లేదు. దక్షిణాదిలో ఇక జులుం నడవదు’అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# సీఎం జగన్ పై రాయి దాడి కేసు

# నిందితుడ్ని కోర్టులో హాజరుపరిచిన పోలీసులు



**ఈ నెల 13న విజయవాడలో సీఎం జగన్ పై రాయితో దాడి**

**ఒక వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**నేడు విజయవాడ కోర్టులో ముగిసిన వాదనలు**

ఏపీ సీఎం జగన్ పై ఈ నెల 13న విజయవాడలో రాయితో దాడి జరగడం తెలిసిందే. ఈ కేసులో నిందితుడ్ని విజయవాడ పోలీసులు నేడు కోర్టులో హాజరుపరిచారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి మైనర్ అని నిందితుడి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. పోలీసులు పేర్కొన్న పుట్టినతేదీ వివరాలకు, అతడి ఆధార్ కార్డులో ఉన్న తేదీకి తేడా ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిందితుడి ఆధార్ కార్డులోని పుట్టినతేదీని పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిందితుడు నేర చరిత్ర కలిగిన వ్యక్తి కాదని సదరు న్యాయవాది స్పష్టం చేశారు. రాయి విసిరితే హత్యాయత్నం కేసు పెట్టారని కోర్టుకు విన్నవించారు. పోలీసులు ఐపీసీ 307 సెక్షన్ తో హత్యాయత్నం కేసు నమోదు చేశారని, 307 సెక్షన్ ఈ కేసుకు వర్తించదని వివరించారు. పోలీసుల తరఫు న్యాయవాది స్పందిస్తూ... నిందితుడు దురుద్దేశపూర్వకంగానే రాయితో దాడి చేశాడని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో హత్యాయత్నం సెక్షన్ వర్తిస్తుందని కోర్టుకు తెలిపారు. ప్రస్తుతానికి విజయవాడ కోర్టులో ఇరువర్గాల వాదనలు ముగిశాయి. మరోవైపు, సీఎం జగన్ పై రాయి దాడి కేసులో పలువురు అనుమానితుల బంధువులు విజయవాడ కోర్టులో సెర్చ్ పిటిషన్ దాఖలు చేశారు. తమ పిల్లల ఆచూకీ తెలపాలంటూ వారు పిటిషన్ లో విజ్ఞప్తి చేశారు. అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ లో తమ పిల్లలను ఉంచినట్టు తెలుస్తోందని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్ ను విచారించిన న్యాయస్థానం సెర్చ్ వారెంట్ జారీ చేసింది. సెర్చ్ వారెంట్ మేరకు అడ్వొకేట్ కమిషనర్ నగరంలోని అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లనున్నారు. పోలీస్ స్టేషన్ లో అనుమానితులు ఉన్నారో, లేదో పరిశీలించనున్నారు.



## నా నామినేషన్ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు: నారా లోకేశ్

### మంగళగిరిలో లోకేశ్ తరఫున నామినేషన్ వేసిన కూటమి నేతలు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తరఫున మంగళగిరిలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి నామినేషన్ వేశారు. దీనిపై నారా లోకేశ్ స్పందించారు. “ఇవాళ మంగళగిరిలో నా తరఫున నామినేషన్ దాఖలు చేసేందుకు వేలాదిగా తరలివచ్చిన మంగళగిరి ప్రజలకు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మీ ఉత్సాహం, మీ ఆశీస్సులే నా బలం. మనం చేయి చేయి కలిపి మంగళగిరిలో విజయంతో కొత్త చరిత్రను లిఖిద్దాం. దశాబ్దాల దుష్ట పాలన నుంచి మంగళగిరికి విముక్తి కల్పిద్దాం” అని నారా లోకేశ్ పిలుపునిచ్చారు.

# సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేయాలి

## రోలు పాడ్ కి అనుసంధానం చేయాలి

## తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి రైతులు వినతి



కామేపల్లి జనసముద్రం ఏప్రిల్ 18:- సీతారామ ప్రాజెక్టు రోలు పాడ్ కి అనుసంధానం చేయాలి అని,ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేయాలి అని ,కాలువలు నిర్మాణం కోసం 2019 అవార్డు ప్రకటించిన భూములకు పస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి రైతులు వినతి పత్రం అందజేశారు.గురువారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కామేపల్లి రైతులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుగ్గి కృష్ణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టి కి . సీతారామ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం కావడం లేదు అని వివరించారు సత్వరమే పూర్తి చేసి సాగు నీరు అందించాలని, కామేపల్లి మండలం లో భూసేకరణ అవార్డు ప్రకటించి నేటికీ డబ్బులు చెల్లించలేదు అని వివరించారు, గోదావరి నదిపై దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగునీరు అందించాలని రెండు దశాబ్దాలపైగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇల్లందు నియోజకవర్గం రోలపాడ్ ను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మార్చాలి అని కోరారు జూలూరుపాడు మండలం పాపకల్లు గుట్టల వరకు ప్రధాన కాలువల నిర్మాణం చేసి రెండు సంవత్సరాల అవుతున్న పనులు ముందుకు సాగటం లేదు. 2019లో ఏన్కూరు కామేపల్లి భూసేక అవార్డు ప్రకటించి నేటికీ డబ్బులు చెల్లించలేదు కాలువల పనులు ప్రారంభం కావడం లేదు పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేయాల్సిన సీతారామ ప్రాజెక్ట్ నత్తనడకన ఉంది సత్వరమే పూర్తి చేయటం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టును నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఖమ్మం జిల్లా ఆయకట్టును రక్షించాలని కామేపల్లి, కారేపల్లి మండలాల సాగు భూములకు సాగునీరు అందించాలి అందుకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు.భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం సరైన నష్టపరిహారం అందించాలి అని కోరారు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య ఉన్నారు, ఈ కార్యక్రమంలో కుందనపల్లి నరేంద్ర రైతులు బాలాజీ, వీరయ్య, గోపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ మల్కాజిగిరి,- 7 పార్లమెంట్ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ లో భాగంగా గురువారం

## జిల్లాలో (8 )మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు







మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18: ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి,- 7 పార్లమెంట్ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ లో భాగంగా గురువారం జిల్లాలో (8 )మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ స్థానానికి 1. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ నామినేషన్, 2. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల జమున నామినేషన్, 3. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పాలది పవన్ కుమార్ నామినేషన్ 4. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బేగరి లోకేష్ నామినేషన్ 5. అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా మేడే సత్యం 6. ఇండిపెంట్ అభ్యర్థిగా చిలకా చంద్రశేఖర్ నామినేషన్, 7. ఇండిపెండెంట్ అభ్యర్థిగా మలోటు శంకర్ నామినేషన్, 8. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పెసరికాయల పరీక్షిత్తు రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, వెరసి మొత్తం 9 నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

## బీజేపీ MP అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గారి నామినేషన్ కార్యక్రమం ను విజయవంతం చేయండి




మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వర రావు జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఏప్రిల్ 18, రేపు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గారి నామినేషన్ కార్యక్రమం లో ప్రతి పోలింగ్ బూత్ నుండి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చినా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, అసెంబ్లీ ప్రభారీ విష్ణు వరద్ధన్ రెడ్డి ఈరోజు మధిర అసెంబ్లీ పరిధిలో ఉన్న మండల అధ్యక్షులు,జిల్లా స్థాయి నాయకుల సమావేశంలో నాయకులు మాట్లాడుతు రేపటి నామినేషన్ కార్యక్రమం లో పోలింగ్ బూత్ ల నుండి కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలనీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి లిచిలువేరు సాంబశివరావు అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు వివిధ మండలాల్ల అధ్యక్షులు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, విరపనేని అప్పారావు, ఆలస్యం వీరప్రసాద్, నూతక్కి నరసింహారావు సీనియర్ నాయకులు మద్దినేని వెంకటేశ్వర్లు ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి, జంపాల రవి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కోట సికిందర్ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి, పుప్పాల చంద్రమౌళి యువమోర్చ జిల్లా కార్యదర్శి కాసిని నాగభూషణం పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ కొండా గోపి దోర్నాల రవీంద్ర, గరిదేపల్లి వేణులిమండల మరియు బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు,

# జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 18 మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మరియు కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి ని మరియు ప్రస్తుత ఎన్నికల బరిలో పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్నటువంటి బలరాం నాయక్ ని సంఘం ఆధ్వర్యంలో కలిసి గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఎన్నిసార్లు అడిగినప్పటికీ పద్మశాలి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల లోపుల్నె ఎవరు అడగకుండా పద్మశాలీల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పద్మశాలి సంఘానికి, చేనేత కార్మికుల బతుకులు బాగు చేయడం కోసం ప్రత్యేక పద్మశాలి సంఘ కార్పొరేషన్ను ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు మైబాద్ జిల్లా పద్మశాలి సంఘం తరపున పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ,జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న బలరాం నాయక్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పద్మశాలీల ఆధ్వర్యంలో త్వరలో ఒక అభినందన సభ సుమారు 15 వేల మందితో ఏర్పాటుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తామని సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న తెలియజేశారు. అదేవిధంగా రేపు మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ వస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి ని కలిసి పద్మశాలీల కోసం ఒక టెక్స్టైల్ పార్కు 200 ఎకరాల స్థలంలో నిర్మించాల్సిందిగా కోరుటకై పద్మశాలీలకు అనుమతి ఇవ్వాలని కోరడం జరిగిందిఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ పద్మశాలీలందరూ కూడా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 1,00,000 (లక్షమంది పద్మశాలీలు)మంది ఏకతాటిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తామని వారికి తెలియజేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలమల నారాయణ,పట్టాభి లక్ష్మయ్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దొంతు పురుషోత్తం జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పు శ్రీనివాస్ గౌరవ సలహాదారుడు దొంతు నరేష్ గౌరవ అధ్యక్షుడు కస్తూరి శ్రావణ్ చిన్నగూడూరు మండల అధ్యక్షుడు దాసరి నరేందర్ దాసరి శ్రీనివాస్ వివిధ మండలాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించిన రైతు సంఘం నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా(ఏప్రిల్.17) జనసముద్రం న్యూస్ ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డును రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.కొనుగోళ్ల ప్రక్రియలో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు.



## చింతలపల్లి లో బాలవికాస వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారం

ఎల్కతుర్తి ఏప్రిల్ 18 %ఝునవ% సముద్రం న్యూస్

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలోని చింతలపల్లి గ్రామంలో బాలవికాస వారి ఆధ్వర్యంలో ప్రతి వేసవికాలంలో చింతలపల్లి లో చలివేంద్రము ఏర్పాటు చేయడం జరిగినది గత నాలుగు సంవత్సరాల నుండి బాలవికాసవారి సహాయంతో చలివేంద్రము ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బాలవికాస సూపర్వైజర్ రమ సుజాత పద్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారుచింతలపల్లి గ్రామ ప్రజలు బాలవికాస వారికి ఎప్పుడూ రుణపడి ఉంటామని గ్రామ ప్రజలు తెలిపా




## స్వార్థపరశక్తులు గెలుపును అడ్డుకోవాలని చూస్తున్నాయి? రఘునందన్ రావు

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 18, (మెదక్ ) బిజెపి అభ్యర్థి అయిన రఘునందన్ రావు ను తన గెలుపును కొందరు స్వార్థపరశక్తులు డబ్బుతో అధికారం అదంతో ఆపాలని చూస్తున్నాయని మెదక్ బిజెపి పార్లమెంటు అభ్యర్థి రఘునందన్ రావు ఆరోపించారు ఉమ్మడి జిల్లా అధ్యక్షులతో కలిసి కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ మొదటి సెట్ నామినేషన్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపును అడ్డుకోవాలని చూస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రజల కోసం పోరాడే బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించి పార్లమెంటుకు పంపించాలి:జగన్మోహన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం టేకులసోమారం గ్రామ శివారులో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు.జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరారు.ప్రజల కోసం పోరాడే నాయకుడిని పార్లమెంటుకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.



## భువనగిరి పార్లమెంట్ ప్రజావాణి అభ్యర్థి నామినేషన్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంట్ స్థానానికి ప్రజావాణి అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు (2) సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగేకు అందజేశారు.భువనగిరి పార్లమెంట్ స్థానానికి ఇది మొదటి నామినేషన్ కాగా ఆయన స్వగ్రామం. తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం కాగా జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఆయనను గెలిపిస్తే భువనగిరి పార్లమెంట్లో ఉన్న అవినీతిని పారద్రోలుతామన్నారు.



## భువనగిరి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా బేతి నరేందర్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంట్ స్థానానికి రెండవ నామినేషన్ దాఖలు అయింది.స్వతంత్ర అభ్యర్థిగా బేతి నరేందర్ నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి హనుమంత్ కే.జండగే కు అందజేశారు.ఆయన స్వగ్రామం జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం వడ్డిచెర్ల గ్రామం కాగా స్వతంత్ర అభ్యర్థిగా ఆయన మొదటగా నామినేషన్ దాఖలు చేశారు.

# కేసముద్రం విలేజ్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ పుస్తకాల పంపిణి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 18 నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ –ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థలు, కేసముద్రం విలేజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాలిటెక్నిక్ పుస్తకాల పంపిణీ, ప్రేరణ, మరియు ఐఐటీ జెఇఇ సదస్సు, నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మిషన్ విద్య విజ్ఞాన్ చారిటీ ప్రోగ్రాం మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం విలేజ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్– మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ సేవలో భాగంగా, పాలిటెక్నిక్ పుస్తకాలు, ప్రేరణ, మరియు కెరీర్ గైడెన్స్, ఐఐటీ జెఇఇ ఎక్సమ్ అవగాహనా సదస్సు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన , డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ఎన్.ఎఫ్. హెచ్.సి. ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ ఇస్లావత్ సుమన్, అధ్యర్యంలో మిషన్ విద్య విజ్ఞాన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సుమన్ మాట్లాడుతూ విద్య మరియు జీవితంలో పెట్టుకోవల్సిన టార్గెట్స్ పైన శ్రద్ధ చూపడం విద్యార్థుల యుక్త వయస్సులో చాలా ముఖ్యం అని, ఒక నిర్దిష్టమైన గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని నిరంతరం ప్రయత్నం చేసినప్పుడే జీవితాన్ని అందంగా, ఆదర్శంగా మలుచుకోవచ్చు. ఉపాధ్యాయుల మరియు తల్లితండ్రుల మాటలు విద్యార్థులు తప్పకుండ విని, పాటించాలి. గమ్యాన్ని చేరుకోనే ప్రయత్నంలో ఎన్నో అవంతరాలు వస్తుంటాయి, అయినప్పటికి వాటిని ఎదుర్కున్నప్పుడే అవి అనుభావాలుగా మారి జీవితంలో గొప్ప విజయాలు సాధించడానికి విలవుతుందని తెలిపారు. అలాగే ఐఐటీ జెఇఇ, జూనియర్ కాలేజీ, పాలిటెక్నిక్ పరీక్షల అవగాహన కల్పించారు. తమ ఫౌండేషన్ విద్యార్థులకు ఎప్పుడు చేయూతగ ఉంటుంది.ఎప్పుడు ఏలాంటి సహకారం కావాలన్న తమ ఫౌండేషన్ నెంబర్ 78927 82387 కి సంప్రదించవచ్చు అని తెలియజేసారు.నేషన్స్ ఫస్ట్




హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మరియు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థల ఫౌండేషన్ ముఖ్య సభ్యులు అయిన డాక్టర్ అశోక్ పరికిపండ్ల మరియు ముడావత్ మోహన్ వారు, తమ స్కూల్ మరియు విద్యార్థుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా విడతల వారీగా ప్రోగ్రామ్స్ నిర్వహిస్తారని ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి తెలియజేసారు.ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కృషి, పట్టుదలతో శ్రమించి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడావత్ మోహన్, సీనియర్ రీసెర్చ్ ఇంజనీర్, ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థి సూచన మేరకు ఇచ్చిన పుస్తకాలను సద్వినియోగం చేసుకొని, అలాగే ప్రోగ్రాం కి వచ్చిన ఫౌండేషన్ సభ్యులు ఇచ్చిన గైడెన్స్ తో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఇస్లావత్ సుమన్, డాక్టర్ అశోక్ పరికిపండ్ల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో పశువుల త్రాగునీటి తొట్టెను పరిశీలిస్తున్న డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 18మూగజీవులకు త్రాగునీటి వసతి కల్పించండి. డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ఏలూరు: త్రాగునీటి కోసం మూగజీవులు గ్రామాలలో ఇబ్బంది పడుతున్నాయని జంతువులకు త్రాగునీటి వసతి కల్పించి మూగ జీవులను ఆదుకోవాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. గురువారం దుగ్గిరాల గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీచేసి పశువుల త్రాగునీటి వసతి తొట్టెలను పరిశీలించారు. వేసవి తాకిడి ఎక్కువగా ఉండడం, భూగర్భ జలాలు తగ్గడం, గ్రామాలలో చెరువులు నిండుకుండడం, జనాభా పెరుగుదల, వారి అవసరాలు పెరగడం వలన నీటి సమస్య జటిలంగా మారిందని వాటి ప్రభావం మనుషులతో పాటు పశువులపై కూడా పడిందని అన్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండడం వలన మూగజీవులు ఇబ్బంది పడకుండా గ్రామాలలో పశువులకు త్రాగునీటి వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించడం జరిగిందని. దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ఉన్న అన్ని త్రాగునీటి తొట్టెలను పునరుద్ధరించి జంతువుల కోసం త్రాగునీటి వసతి కల్పించాలన్న పంచాయతీ కార్యదర్సులకు ఆదేశాలు జరిచేయడం జరిగిందని అన్నారు. దానిలో భాగంగా దుగ్గిరాల గ్రామం రావడం జరిగిందన్నారు. వేసవి ప్రణాళికలలో భాగంగా చెత్త, ఎండుటాకులు, మురికితో నిండిన పశువుల తొట్టెలను శుభ్రపర్చి నీటితో నింపాలని అన్నారు. లైవ్ స్టాక్ రికార్డు ప్రకారం జిల్లాలో రెండు లక్షల ఆవులు, ఐదు లక్షల గేదలు,



ఐదున్నర లక్షల గొర్రెలు, రెండు లక్షల మేకలు ఉన్నాయని గుర్తుచేస్తూ పాడి పశువులు మనజాతి సంపదని, పల్లె సంస్కృతిలో భాగమైన పశువులను సంరక్షించే భాద్యత అందరిదని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. జిల్లాలో ఉన్న 500 పశువుల త్రాగునీటి తొట్టెలను రెండు రోజులలో పునరుద్ధరించి మూగ జీవులకు త్రాగునీటి వసతి కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, డీపీఎం పులి సత్యనారాయణ ఉన్నారు.

# వేసవికాలం సంభవించే అనారోగ్య సమస్యల గూర్చి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి. అసిస్టెంట్ మలేరియా అధికారి గోవిందరావు వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ 18 ఆరోగ్య కార్యకర్తలు మరియు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (MLHP) వేసవికాలంలో సంభవించే అనారోగ్య సమస్యలు గూర్చి ప్రజలకు విస్తృతగా అవగాహన కల్పించాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు సూచించారు స్థానిక పెదవేగి మండలం పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి ఆరోగ్య కార్యకర్తలు మరియు %మీానూ% ల సమావేశంలో మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వేసవికాలంలో తరచూ సంభవించే వడదెబ్బ గూర్చి, వడదెబ్బ లక్షణాలు గూర్చి, వడదెబ్బ నుండి తప్పించుకునే మార్గాల గూర్చి వడదెబ్బ సంభవిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి అవగాహన కల్పించాలని,వడదెబ్బ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధిక వేడి వల్ల శరీరంలో ఉండే నీరు చెమట రూపంలో బయటకు పోవడం వలన వడదెబ్బ గురయ్యే అవకాశం ఉందని వడదెబ్బకు గురైన వ్యక్తి డిహైడ్రేషన్ గురవుతాడని, శరీర ఉష్ణోగ్రత పెరగడం వల్ల జ్వరంతో బాధపడతాడని, వాంతులు, కళ్ళు తిరగడం నీరసపడిపోవడం, స్పృహ కోల్పోతాడని ఆ సమయంలో వైద్య సిబ్బంది అప్రమత్తతో వ్యవహరించి ప్రథమ చికిత్స చేసి అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని, అలాగే ప్రజలకు కూడా అధిక వేడిలో పని చేయరాదని, ఎక్కువగా ధర పదార్థాలైన కొబ్బరి బొండాలు నీరు గ్లూకోజ్ వాటర్, మజ్జిగ, మంచినీరు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని, కాటన్ దుస్తులు తలపాక టోపీ కళ్లద్దాలు గొడుగు, ఎక్కువగా నీడ ప్రాంతాల్లో పనిచేయడం



ద్వారా వడదెబ్బ నుండి తప్పించుకోవచ్చు సూచించారు అలాగే వేసవికాలంలో వైరల్ జ్వరాలు ముఖ్యంగా డెంగ్యూ జ్వరాలు అదిక వేడి వల్ల ఇతర జ్వరాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు పరిసర పరిశుభ్రత పాటించాలని వారానికి ఒకసారి నీటి నిల్వ ప్రాంతలైన తొట్టెలు, డ్రమ్ములు, పల్లపు నీటి ప్రాంతాల్లో ఫ్రైడే డ్రై డే ఆచరించాలని సూచించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పూర్ణిమ డాక్టర్ ప్రత్యూష కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ రోజ్ మేరీ, మంగమ్మ, హెల్త్ సూపర్వైజర్ రమేష్ హెల్త్ అసిస్టెంట్స్, %మీానూ%, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు



# గెలుపు దిశలో ఏలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆళ్ల నాని నామినేషన్ జన సందోహంలో జరిగినది. అభిమానులు గజమాలతో స్వాగతం

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 184 వ సారి ఎమ్. ఎల్. ఏ. గా, హ్యాట్రిక్ విజయం దిశగా మాజీ మంత్రి, వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని నామినేషన్ పాదయాత్ర. గురువారం ఎమ్. ఎల్. ఏ ఆళ్ల నాని నామినేషన్ కై శ్రీ రామ్ నగర్ క్యాంప్ కార్యాలయం నుండి కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ, డప్పుల హోరుతో, కార్యకర్తల నృత్యాలతో నగరంలో పండుగ వాతావరణం తలపించేలా ఎమ్. ఎల్. ఏ. అభ్యర్థి ఆళ్ల నానికి గజమాలలు వేసి భారీ వూరేగింపుగా పాదయాత్ర ప్రారంభ మయ్యింది. ఈ పాదయాత్ర సెయింట్ ఆన్స్ కాలేజీ, అమీనాపేట, అశోక్ నగర్, డి. మార్ట్, సుబ్బమ్మ దేవి స్కూల్, 12 పంపుల సెంటర్, ఏ. కే. జి. సెంటర్, నూకాలమ్మ గుడి, ఆదివారపు పేట, సి. ఎస్. ఐ. స్కూల్ వద్ద ఫ్లై ఓవర్ మీదుగా పాత వంతెన, బిర్లాభవన్ సెంటర్, గడియారపుస్తంభం మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు ఆళ్ల నాని మండుటెండ లో పాదయాత్ర గా భారీ వూరేగింపుతో చేరుకొన్నారు. పాదయాత్ర చివరి వరకు అదే ఆదరణ, ఆప్యాయత గా మహిళలు అడుగడుగునా హారతులతో, పూల వర్షం కురిపించారు. వై. ఎస్. ఆర్. ఏలూరు ఎమ్. ఎల్. ఏ. అభ్యర్థి గా ఆళ్ల నాని రిటర్నింగ్ అధికారి ఎమ్. ముక్కంటి కి తన నామినేషన్ పత్రం దాఖలు చేసారు. ఈ కార్యక్రమం లో ఏలూరు ఎమ్. పి. అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, దెందులూరు వై. ఎస్. ఆర్. పార్టీ ఎమ్. ఎల్. ఏ. అభ్యర్థి కొటారు అబ్బాయి చౌదరి, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ళ శ్రీ లక్ష్మి,జెడ్. పి. చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదు, ఏ. పి. మెడికల్ బోర్డు సభ్యులు దిరిశాల వరప్రసాద్, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, ఏ. ఎమ్. సి. చైర్మన్ నెర్సు చిరంజీవి, మాజీ చెర్మన్ మంచెం మై బాబు, జిల్లా బి. సి. సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాద్, డిప్యూటీ మేయర్లు గుడిదేశీ శ్రీనివాస్, ఎన్. సుధీర్ బాబు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ఎన్నికల పార్టీ ఇంచార్జ్ లు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# జోరుగా సాగుతున్న కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ ఎన్నికల ప్రచారం

## వీధులన్నీ పసుపు నీళ్లతో శుద్ధి చేసి... ఉమ్మడి పార్టీ నాయకులకి ఘన స్వాగతం పలుకుతున్న గ్రామ ప్రజలు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 18 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లారైల్వే కోడూరు నియోజకవర్గంలో చిట్వేల్ మండలం కె.వి.ఆర్ ఆర్ పురం పంచాయతీ లో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో భాగంగా ,నారా చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్, చేపట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించిన రైల్వేకోడూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ , తెలుగుదేశం ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి అన్నపూర్ణాదేవి వరలక్ష్మమ్మ వారు డేర్ అండ్ డైనమిక్ యూత్ లీడర్ తెలుగుదేశం యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి సతీమణి శిరీష వారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంచయ్య యాదవ్, మాజీ సర్పంచ్ పద్మావతియమ్మ, కోటి, ఎం. నరేష్, నందల సుబ్బరాయుడు ,ఒంటెలు వెంకటేష్ ,ఒంటెలు జేయమ్మ ,వెంకట సుబ్బయ్య, మెంచల వెంకటయ్య, బోల్లె వెంకటరమణ ,బొల్లె శ్రీను, ఒంటరు సుబ్రమణ్యం ,వేమన సుబ్రమణ్యం ,కోడూరు కృష్ణయ్య,వేమన రాజా, యెలకచర్ల వెంకటయ్య ,మంద మని ,మంద మహేష్ ,మంద నాగేష్ ,ఎలకచర్ల ఈశ్వర ,గంగయ్య ,చిన్నయ్య ,పేరూరి సుబ్బయ్య మరియు కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు



# వైసీపీ ప్రభుత్వంలో 27 సంక్షేమ పథకాలు అమలు చేయటానికి నా వంతు కృషి చేస్తా. కూటమిఎంపీ అభ్యర్థి పుట్ట మహేష్ యాదవ్ వెల్లడి

జన సముద్రం ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 18తెలుగుదేశం పార్టీ ఎస్ .సి సెల్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు ఆధ్వర్యంలో, ఏలూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు యాళ్ళ సుజీవరావు అధ్యక్షతన ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ఏలూరు లో జరిగిన ఎస్సీల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏలూరు పార్లమెంట్ ఉమ్మడి కూటమి ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ను సన్మానించి, అనంతరం దళితులపై గత ప్రభుత్వంలో జరిగిన దాడులను, అరాచకాలను ఎంపీగా గెలిచిన అనంతరం దేశ ప్రజలకు తెలిసేలా పార్లమెంట్ లో లేవనెత్తాలని, దళితులకు వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను మరలా అమలు చేయడానికి, అదేవిధంగా పార్లమెంట్ స్థాయిలో రాబోయే రోజుల్లో దళితులకు సంపూర్ణ మద్దతు అందించాలని వినతిపత్రం అందిస్తున్న ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్, చింతలపూడి నియోజకవర్గ ఎస్సీలిసెల్ అధ్యక్షులు పల్లి శ్రీను,





# మాచర్ల 30వ వార్డులో జరిగిన జూలకంటి బ్రహ్మారెడ్డి జన్మదిన వేడుకలు

జనసముద్రంన్యూస్ , ఏప్రిల్18 , పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం , మాచర్ల . పట్టణంలోని 30వ వార్డులో బిజెపి, తెలుగుదేశం , జనసేన ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదినం సందర్భంగా 30వ వార్డు అధ్యక్షులు మాచర్ల బాబు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులుగా తెలుగుదేశంపార్టీ మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కొమెర అనంత రాములు, మాచర్ల బాబు ,మాచర్ల దాసు కంభంపాటి రవి , ఎరసాని బిక్షం బాబు , మాచర్ల అశోక్ , ఎనకపాటి జాను , శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.





# 29వ వార్డు లో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన జూలకంటి శోభారాణి, తనయుడు నాగార్జున రెడ్డి

జనసముద్రంన్యూస్ ఏప్రిల్ 18, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల."ఇంటింటికి జూలకంటి" కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణంలోని 29 వ వార్డులో వినాయకుని గుట్ట మరియు యనాదుల కాలనీ లో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి జూలకంటి శోభారాణి మరియు తనయుడు జూలకంటి నాగార్జున రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఇంటింటికి తిరిగి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసిపికి.. కంచుకోటగా పిలవబడిన "ఓబులవారిపల్లి మండలం"

# కంచు కోటనే బద్దలు కొడుతున్న "టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి"

## మంగంపేట బల్జిపల్లి నుంచి మొదలైన మార్పు...ఎన్డీఏ కూటమికి జేజేలు పలుకుతూ 75 కుటుంబాలు చేరిక



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 18 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం మంగంపేట పంచాయతీ బలిజపల్లి గ్రామంలో ..రైల్వే కోడూరు టీడీపీ ఇంఛార్జి ముక్కా రూపానందరెడ్డి..మరియు జనసేనా ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్ .మరియు మంగంపేట సీనియర్ నాయకులు అధ్వర్యంలో టీడీపీ , జనసేన పార్టీలో చేరిన.. 75 కుటుంబాలు... పార్టీలో చేరిన నాయకులు అరిగాలల గోవిందు,కొట్టూరు మని, కోటూరు రమణ ,తిరుమలశెట్టి శ్రీను,గునిపటి శివ, సుబ్రమణ్యం, వెంకటరమణ ,సుబ్బయ్య ,బలు,సునీల్,యతిష్,గున,శివ,సంతోష్, తదితరులు పార్టీలో జాయిన్ అయినారు, ఈ కార్యక్రమంలో గునిపాటి చిన్న రాయుడు, అనుమలగండం చంద్రమోహన్, కళ్ళ చలపతి ,గోనుపాటి కిరణ్, కొటూరమని, కొఠారి రమణ, బిజెపి నాయకుడు పులపుతూరి రామసుబ్బారెడ్డి, తిరుమల శెట్టి శ్రీను, లావులూరి మల్లికార్జున, మంగారపు నరసింహులు, నారదాస్ కృష్ణయ్య, గునుపాటి శివయ్య, కందుకూరి మని,చెని లక్ష్మీనారాయణ, మరియు గ్రామ ప్రజలు ఎన్డీఏ కూటమి అభిమానులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ ఆపరేషన్ సిబ్బందికి ఎలక్ట్రాల్ పంపిణీ



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 18 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోఎర్రచందనం పరిరక్షణ కు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ లలో పాల్గొనే సిబ్బందికి టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ గురువారం ఎలక్ట్రాల్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. భగ్గుమంటున్న ఎండల ధాటికి సిబ్బంది డీ హైడ్రేషన్ కు గురి కాకుండా తగిన చర్యలు ఎస్పీ శ్రీనివాస్ తీసుకుంటున్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఆపరేషన్ సిబ్బంది యధావిధిగా తమ విధులను నిర్వహిస్తున్నారు. దీంతో సిబ్బంది ఎండల బారిన పడి అనారోగ్యానికి గురి కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన ఆరోగ్య జాగ్రత్తలు పాటించేందుకు సహకరిస్తున్నారు. ఈ సందర్బంగా ఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇదే విధంగా రైల్వే కోడూరు, సానిపాయ, కడప సబ్ కంట్రోల్ కేంద్రాల ఆపరేషన్ టీమ్ లోని వంద మందికి పైగా సిబ్బందికి ఎలక్ట్రాల్ ప్యాకెట్లు అందజేసినట్లు తెలిపారు. వ్యూహాత్మక ప్రాంతాల్లో నిఘా తీవ్రం చేశామని చెప్పారు. సిబ్బంది వడదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చెంచుబాబు, ఆపరేషన్స్ ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి, సిఐ శ్రీనివాసులు, ఆర్ ఎస్ ఐలు పాల్గొన్నారు.

# గుడివాడలో వైసిపికు షాక్ మీదా - ఆ పార్టీ కీలక నేతలు ఒక్కొక్కరు టిడిపిలో చేరిక



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్. 18. గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో -19వవార్డు వైసిపి ఇన్చార్జ్ గణపతి సూర్జం,100మంది వైసిపి యువత టిడిపిలో చేరికమాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులతో కలిసి - వైసీపీ నాయకులకు పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించిన వెనిగండ్ల రాము.పట్టణ వీధుల్లో భారీ ర్యాలీగా టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)వద్దకు చేరుకుని పార్టీలో చేరిన వైసిపి నాయకులు.గుడివాడకు ఏం చేశాడో చెప్పే ధైర్యం బూతుల నానికి ఉందా అని సవాల్ విసిరిన రామువెనిగండ్ల రాము పాయింట్స్ఎన్ని నిధులు తెచ్చి మన ప్రాంతాన్ని ఎంత అభివృద్ధి చేశాడొ చెప్పలేము కానీ - జూద క్రీడలు, గంజాయి విక్రయాలు, మట్టి మాఫియా, రియల్ మాఫియాలలో మన గుడివాడలో ఎంతో అభివృద్ధి చేశారు. బూతులు తిడుతూ నోరేసుకొని పడిపోవడం కాదు, ప్రచారంలో తమ సమస్యలపై ఎక్కడికక్కడ ప్రజల నిలదీతలపై దమ్ముంటే మాట్లాడాలి. ఏ వార్డుకు వెళ్లిన, ఏ గ్రామానికి వెళ్లిన నీటి కష్టాలు, రోడ్ల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తన షాడోకు గుడివాడ పాలన అప్పగించి, ఎమ్మెల్యే దోపిడీకే ప్రాధాన్యత ఇచ్చాడు. గుడివాడ ప్రజలకు మాట ఇస్తున్నాను - ఎన్నికల అనంతరం కూడా మితో కలిసే ప్రయాణిస్తాను.చంద్రబాబు సహకారం, కేంద్ర నిధులతో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను అమలు చేసే బాధ్యత నాది. ప్రజలకు మంచి చేయడం కోసం మంచి వారందరూ టిడిపిలోకి వస్తున్నారు.ఎన్నికలలోపు వైసీపీ ఖాళీ అవుతుంది, ఎన్నికల తర్వాత కనిపించదు.నాని అనే వ్యక్తి పచ్చి మోసగాడు అవసరం తీరిన తర్వాత వదిలేయడంతో నానిను మించిన వారు లేరు.20 ఏళ్లుగా మోసపోయింది చాలు, ఇక మోసపోలేమంటూ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు.నీ వ్యవహార శైలిని అసహ్యించుకుంటున్న , అనేకమంది నాయకులు మాతో టచ్ లో ఉన్నారు. గణపతి సూర్య నారాయణ,గణపతి వెంకట రమణ,గణపతి శివ,కె.శివాజీ,కె.ప్రకాష్,డి.శ్రీనివాసరావు,బి.వెంకటేశ్వరరావు,జి.సారధి,ఎం.రామబాబు,బి.ఆది నారాయణ, జి. వెంకటేష్, బి.వెంకటేష్ ,వి.అప్పారావు, వై.వీర రాజు,జి.చిన్నా,పురుషోత్తం రవి,అల్లాడ భాస్కర్,ఎం.రమణ,చి.చిన్న శేషు,కె.నరేష్, అప్పన అనిల్ కుమార్ వినయ్ నాయుడుదేవ నాగరాజు తదితర వైసిపి నాయకులు, యువకులు రాము సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పార్టీ నాయకులు గోకవరపు సునీల్, ముళ్లపూడి రమేష్, వసంతవాడ దుర్గారావు, పంచమర్తి శ్రీనివాసరావు, వల్లభనేని శ్రీను, గాజులపాటి రవి, పాల్గొన్నారు.

# గుడివాడ రూరల్ మండలంలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము

# ఎన్నికల ప్రచారం - బొమ్ములూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టిన రాము





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్. 18. గ్రామంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాముకు ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు.అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన రాము.ప్రచారంలో క్రేన్ గజమాల వేస్తూ రాముపై తమకు ఉన్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్న, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి,టిడిపి శ్రేణులుమాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు గుత్తికొండ రాజబాబు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి టిడిపి శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సీఎం జగన్ ప్రభుత్వ అసమర్థత - ఎమ్మెల్యేగా కొడాలి నాని చేసిన దోపిడీలు, అరాచకాలను ప్రజానీకానికి వివరించిన రాము. ఎన్నికల ప్రచారంలో వీధి వీధినా బ్రహ్మరథం పడుతూ రాముకు స్వాగతం పలుకుతున్న ప్రజానీకంచంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజానీకానికి తెలియజేసిన రాము. గుమ్మడి కాయలతో రాముకు దిష్టి తీసిన-బొమ్ములూరు గ్రామ మహిళా సోదరీమణులు గ్రామంలోని దేవాలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించిన రాము. వెనిగండ్ల రాము సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన పలువురు గ్రామస్తులురాము - కూటమి పార్టీల నేతలను తమ ఇళ్ళలోకి ఆహ్వానిస్తూ వివిధ రూపాల్లో సత్కరిస్తూ, ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్న గ్రామ పెద్దలు, అభిమానులు.మహిళా సోదరీమణుల హారతులు, అవ్వ తాతల ఆప్యాయతలు, అన్నదమ్ముల జేజేల నడుమ, కోలాహలంగా సాగిన రాము ప్రచారంపల్లె పల్లెలో బ్రహ్మరథం, అడుగడుగునా నీరాజనాలు, పూల వర్షంతో గ్రామ గ్రామాన వేనిగండ్ల రాముకు పల్లె ప్రజల ఘన స్వాగతం.టపాసులు కాలుస్తూ జై చంద్రబాబు, జై జై రాము అంటూ నినాదాలు చేస్తూ సందడి చేస్తున్న యువత.తనపై ఎనలేని ఆదరాభిమానాలు చూపించిన బొమ్మలూరు గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానువెనిగండ్ల రాము పాయింట్స్గుడివాడ అభివృద్ధి, బావితరాల భవిష్యత్తుకు ప్రజలు చేయవలసినదల్లా ఒక్కటే - అహంకారంతో విర్రవీగుతున్న రాక్షసుడికి ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెంది, భావితరాలకు భవిష్యత్తు ఉంటుంది. చంద్రబాబు సీఎం అయితే సంక్షేమ పథకాలు కొన సాగిస్తూనే, సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలుగుతారు. వైసీపీ ప్రభుత్వ చేతకాని పాలనతో ప్రజలకు కష్టాలు. గుడివాడ ఎమ్మెల్యే ఏనాడో ప్రజలను గాలికి వదిలేసాడు, ఓట్ల కోసం ఇప్పుడు నేల మీదకు వచ్చి రోడ్లపై తిరుగుతున్నాడు. ఎన్నికల ప్రచారంలో ఎక్కడికక్కడ నిలదీతలతో , ఎమ్మెల్యేకు తన పరిస్థితి అర్థమైంది. ఓటమి భయం మొదలై, విద్వేషాలు రెచ్చగొ ట్టేందుకు కొత్త ఎత్తుగడకు తెర లేపుతున్నాడు. నాకు రాజకీయాల ముఖ్యం కాదు, ప్రజలకు మంచి చేయడమే నా ఏజెండా. రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడంతో నత్త నడకన సాగుతున్న వాటర్ ప్రాజెక్టుల నిర్మాణ పనులను, సీఎం చంద్రబాబు సహకారంతో పరుగులు పెట్టిస్తా.సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను-గ్లాసు గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలశౌరిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు శిరస్సు వంచి విజ్ఞప్తి చేస్తున్నాను.రాము ఎన్నికల ప్రచారంలో సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్,గుత్తా చంటి,కొడాలి రామరాజు,గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి నురేంద్రబాబు,బిజెపి పార్లమెంట్ కన్వీనర్ సురే గాంధీ,అంగడాల సతీష్. జనసేన పార్టీ నాయకులుకొదమల గంగాధర్,బుల్ల కింగ్. బొమ్ములూరు తెలుగుదేశం పార్టీ నాయకులు శొంఠి నాగేశ్వరరావు,శొంఠి గంగాధర్ రావు,వంగలపాటి కుమారస్వామి,గుత్తా శ్రీనివాసరావు, శొంఠి గోవిందరాజులు,గుత్తా సుబ్రహ్మణ్యేశ్వర రావు,లింగం బాబ్జి,బుర్రల సుబ్బారావు, ఉప్పులూరి కృష్ణ,సంగటి డాక్టర్ బాబు,ఉసల నవీన్,జుమ్మాల బాపయ్య.టిడిపి నాయకులు కర్ర సుధాకర్ (స్టేట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి),కర్రే వెంకటగిరి,మెండు జోజి బాబు,వీర నాంచారయ్య, నిమ్మగడ్డ నాగ శాస్త్రి, భూపతి బూడే బాబు,ముడాల కనకదుర్గయ్య, మడక అరవింద్, రామదేని వేణుబాబు,చాట్రగడ్డ రవి,లింగం చిట్టి బాబు,అట్లూరి స్వరూప్ ,బండ్ల వెంకన్న,మార్కు రాజు, గోర్రుపతి సుబ్బారావు,కైలే రంజిత్ కుమార్,చీకటి శేషగిరిరావు, బాయిరెడ్డి నాగేశ్వరరావు,వీరపనేని వంశీకృష్ణ,గుమ్మడి రాజు,రేమల్లి రజనీకాంత్, సమ్మెట బ్రహ్మాజీ,సమ్మెట అశోక్,వట్టెం అంజయ్య, అడుసుమిల్లి వెంకటరత్నం (బాబాయ్),వర్రీ నాగరాజు, నెరసు కాశి, నున్న పృధ్వి తేజ్,దొండపాటి మహేష్ ,మెరుగుమాల విజయ్,%దీ% జాన్, కందం శ్రీనివాసరావు,మరీదు రోహిణి కుమార్,గుడివాడ జోన్స్,ప్రభాకర్.గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాలికల వసతి గృహ భవనం

# గోడ కూలి బాలికలకు స్వల్ప గాయాలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 18, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. పట్టణంలోని శ్రీశైలం రోడ్డులోని గౌడ కాలనీలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ భవనము గోడ కూలి బాలికలకు స్వల్ప గాయాలయిన సంఘటన మాచర్ల పట్టణంలో గురువారం జరిగింది. మధ్యాహ్నం సమయం అవ్వడంతో అక్కడ ఎవరూ లేకపోవడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది .నాడు-నేడు నిధులు ఏమయ్యాయి... టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి , కొమెర దుర్గారావునాడు-నేడు నిధులతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు , వాటి గతులు మార్చామంటూ గొప్పలు చెప్పుకునే వైసిపి ప్రభుత్వం వసతి గృహం గోడ కూలిన సంఘటనకు ఏం సమాధానం చెబుతారని టిడిపి నాయకులు కేశవరెడ్డి మరియు పట్టణ టిడిపి అధ్యక్షుడు దుర్గారావు ప్రశ్నించారు. నాడు-నేడు పేరుతో ప్రభుత్వ నిధులను వైసీపీ కార్యకర్తలకు దోచి పెట్టారని ఆరోపించారు. వసతి గృహం లోనే ఏ గదులు చూసినా భయానక రూపంలో ఉన్నాయని ఎప్పుడు ఏ గది కూలుతుందో చెప్పలేని విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల అదృష్టం కొద్దీ అక్కడ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని లేకపోతే ఆ సంఘటన ఊహించుకుంటేనే కళ్ళు చెమర్చుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. నాడు-నేడు అంటూ ప్రకటనలకే వైసీపీ ప్రభుత్వం పరిమితమైందన్నారు. రంగులు పూసి నాసిరకం పనులను కప్పిపుచ్చుకొని నాణ్యత లోపంతో పనులు చేశారని ఆయన ఆరోపించారు.ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# సమ్మర్ క్యాంపు 2024 పోస్టర్ రిలీజ్

# మరియు నిర్వహణ కోసం బుక్స్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

జనసముద్రం న్యూస్, డాబాగార్డెన్స్,విశాఖపట్నం,ఏప్రిల్18,ఈ రోజు ఉదయం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో విశాఖపట్నం మరియు అల్లూరి జిల్లాల్లో సమ్మర్ క్యాంపు 2024 (బాలల వేసవి శిబిరం ) నిర్వహణ నిమిత్తం ఆసరా ఛారిటబుల్ సొసైటీ (ఏ.సి.ఎస్) మరియు గౌతు లచ్చన్న ఆర్గనైజేషన్ ఫర్ వీకర్ సెక్షన్స్ (గ్లో) సంస్థలు బుక్స్ %ఊ% స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశాయి. సమ్మర్ క్యాంపులను వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ (వి.సి.సి) విశాఖపట్నం జిల్లాలో, గిరి బాల నేస్తం (జి.బి.ఎన్) అల్లూరి సీతారామ రాజు జిల్లాలో నిర్వహిస్తారు. ఆటపాటలు బాల్యము మరచిపోలేని విధంగా తోటి స్నేహితులతో కలసి వేసవిలో ఆటవిడుపు తో పాటు విజ్ఞానం, వినోదం అందిస్తుంది ఈ క్యాంపు. "సమ్మర్ క్యాంప్ ఏప్రిల్ 25 నుండి మే 10 వరకు 15 రోజుల పాటు నిర్వహించబడుతుంది. క్రీడలను ప్రోత్సహించడం మరియు బాలలలో పఠనాభిమానాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది. వివిధ కార్యకలాపాలు, వర్క్‌షాప్‌లలో పాల్గొనడం ద్వారా, శారీరక దృఢత్వం, పఠనం యొక్క ఆనందం మరియు వారిలో విలువలను పెంపొందించాలని లక్ష్యంగా నిర్వహించడం జరుగుతు%శీ%దని ఆసరా ఛారిటబుల్ సొసైటీ ప్రెసిడెంట్ సి. సునీత అన్నారు. గ్లో సంస్థ నుంచి శ్రీ వెంకట గిరి మాట్లాడుతూ మొత్తం 165 కేంద్రాలలో క్యాంపు ల నిర్వహణ కు అవసరమైన కిట్స్ ఇవ్వడం జరిగింది. విశాఖపట్నం జిల్లాలో 125 చోట్ల మరియు అల్లూరి జిల్లాలో 40 చోట్ల నిర్వహించడం జరుగుతుంది. ఒంటరితనం పిల్లలను వేధిస్తున్న సమస్య. ఇటువంటి వాటిల్లో పాల్గొనడం ద్వారా నలుగురు తో కలసిమెలసి వుండడం, మంచి చెడు తెలుసుకునే అవకాశం ఉంటుంది అన్నారు.వ్యవస్థాపకులు డా.కె.రమాప్రభ ఈ 2 సంస్థలతో పాటు కొంతమంది వ్యక్తులు అందించిన ఈ సహాయం నిస్సందేహంగా బాలల సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లలు కలవడమే ఒక చైతన్యం. అలా కలుసుకొని మాట్లాడడం, ఆటలు ఆడడం, బొమ్మలు చేయడం, బొమ్మలు వేయడం, పుస్తకం చదవడం ,కథ చెప్పడం, ఇంటి పనులు చేయడం, పాటలు,డాన్స్ ఇలా ఎన్నో వారికి నచ్చిన అంశాలతో క్యాంపు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో భీమిలి, మధురవాడ, ఆరిలోవ, మద్దిలపాలెం, జగదాంబ, కంచరపాలెం, గాజువాక, స్టీల్, గోపాలపట్నం జోన్స్ నుంచి కన్వీనర్లు మరియు ఆర్గనైజర్లు పాల్గొన్నారు.




# చలి వేంద్రాన్ని ప్రారంబిస్తున్న ఎంపిడివో విలియమ్స్

# ఎంపిడివో కార్యాలయం వద్ద చలి వేంద్రం ప్రారంభం

జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 18 పుల్లల చెరువు. మండల కేంద్రమైన పుల్లల చేరువులోని ఎంపిడివో కార్యాలయం వద్ద చలి వేంద్రాన్ని ఎంపిడివో పి.జె.విలియమ్స్ గురువారం ప్రారంభించారు. ఎంపిడివో విలియమ్స్ మాట్లాడుతూ,నిత్యం ప్రజలు ఏదో ఒక పనిమీద ఇక్కడికి వస్తుంటారని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వేసవికాలం కావటంతో ఈ చలివేంద్రం ద్వారా ప్రజల దాహం తీరుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలమేరకు ఆదర్శ. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ,డిఆర్డీఏ వైఎస్సార్ కెపి గ్రామసంఘాల వివోఎస్ సహకారం తో ఏపీఎం వెంకటయ్య ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ శరత్ బాబు,శ్రీనిధి మేనేజర్ అంబటి.వీరారెడ్డి,స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ సాంయేల్, సీసీ నాగయ్య,అకౌంటెంట్ మాధవి,వివోఎలు,పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జిల్లాకు విచ్చేసిన కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు

## వివరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్





జన సమితి మూవీస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 18ఏలూరు,ఏప్రిల్18: ఎలక్షన్ కమిషన్ ఏలూరు జిల్లాకు నియమించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు (ఎక్స్పెండీచర్ అబ్జెర్వర్స్) పి.కీర్తి నారాయణ్, షెరింగ్ జోర్డన్ భూటియా,మేశ్రామ్ గౌరవ్ మధుకర్ లు జిల్లాకు రావడం జరిగింది. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ కు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులకు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి తో ఎన్నికల వ్యయ పరిశీలకులు (ఎక్స్పెండీచర్ అబ్జెర్వర్స్) పి.కీర్తి నారాయణ్, షెరింగ్ జోర్డన్ భూటియా,మేశ్రామ్ గౌరవ్ మధుకర్ లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని పార్లమెంటు నియోజకవర్గం, అసెంబ్లి నియోజకవర్గాల పరిధిలో ఖర్చుల అంచనా వివరాలు, రికార్డులు నిర్వహణా తదితర అంశాలపై చర్చించడం జరిగింది.

# రాయి సైదులు మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటు

జనసముద్రం న్యూస్ మొనగాల ఏప్రిల్ 18 నేలమర్రి గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ రాయి సైదులు (76) మరణం సిపిఎం పార్టీకి వారి కుటుంబానికి తీరనిలోటని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య అన్నారు. గురువారం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రాయి సైదులు మృతదేహంపై ఎర్రజెండాను కప్పి వారికి విప్లవ జోహార్లు అర్పిస్తూ ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య మాట్లాడుతూ సైదులు చిన్నతనము నుండి ఎర్రజెండా నాయకత్వన జరిగిన ప్రజా పోరాటాలో చురుకైన కార్యకర్తగా ప్రజాలను కదిలించడంలో రైతు కూలీలను మమేకం చేస్తూ పోరాట ఉద్యమాలలో నీతిగా నిజాయితీగా ఉంటూ నాయకత్వాని అండదండలనిస్తూ వారిని కాపాడుకోవడంలో ఘనమైన పాత్ర పోషించాడు అని వారి మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటు అని అన్నారు. రాయి సైదులుకు ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుర్లు, ఉన్నారు, సైదులుకు విప్లవ జోహార్లు అర్పిస్తూ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి,మామిడి గోపయ్య, సిపిఎం పార్టీ గ్రామ శాఖ కన్వీనర్ బట్టి పల్లి ఉపేందర్, శాఖ కార్యదర్శులు బచ్చలకూర సుధాకర్, జలగం జీడయ్య, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర సికిందర్, బి గోవర్ధన్, కె రాములు,ఆర్ వెంకటరత్నం,బి గురవయ్య, ఆర్ రాజశేఖర్,ఆర్ నాగేశ్వరరావు,ఆర్ శ్రీను, వి నరసయ్య, కె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## ఎంపీపీ భవాని పవన్ కుమార్





చింతపల్లి ఏప్రిల్18(జన సముద్రం న్యూస్ చింతపల్లి) ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు.గురువారం గోడుకొండ్ల గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవము సందర్భంగా జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ స్వామి గుడి చైర్మన్ ,ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంగిరేకుల. గోపాల్ లక్ష్మమ్మ,, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, ఆలయ ధర్మకర్తలు ,యువసేన యూత్ అసోసియేషన్ అధ్యక్షులు . మల్లోజు జగన్ చారి, శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పోలేపల్లి నరేష్,శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టే పర్వతాలు,మాజీ సర్పంచ్ విజయ గోవర్ధన్ , ఆలయ ధర్మకర్తలు మద్దెల కృష్ణ, రాము, ఉమ, లక్ష్మమ్మ, యాదయ్య ,జంగయ్య వెంకటయ్య, గ్రామ పెద్దలు మాస. భాస్కర్, బాజపెల్లి నిరంజన్ గౌడ్ ,వెంకటేశ్వర్ రెడ్డి ,బందారు సీతారాములు,, ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు , వివిధ పార్టీల నాయకులు ,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు. బంధువులు ఆడపడుచులు రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. రథోత్సవం సందర్భంగా గోడుకొండ్ల , మాల్ వెంకటేశ్వర్ నగర్ ,పోలేపల్లి రాంనగర్, సమీప గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. రథోత్సవానికి వచ్చిన ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ ,పలువురు ప్రముఖులు ,నాయకులకు, గ్రామ పెద్దలకు , విలేకరులకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఇడుకుల్ల రాము ,అడ్వకేట్ రాము సాగర్ ,ఐటి శ్రీరాములు, వ్యాపారస్తులు సెల్వరాజ్ ఆధ్వర్యంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# దుబాయ్ ని ముంచెత్తిన వరద...నీట మునిగిన విమానాశ్రయాలు షాపింగ్ మాల్స్

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 17 ( ఇంటర్నేషనల్ న్యూస్ )దుబాయ్%ౌ%ఎడారిలో ఉన్న ఒక అద్భుత ఖరీదైన నగ రం దీని అబ్బురపరిచే శోభ అందరినీ ఆశ్చర్యపరుస్తుం ది. ప్రపంచ ప్రజలను తనవై పుకు తిప్పుకుంటుంది. అలాంటి దుబాయ్‌లో రెండేళ్లుగా జడలేకుండా పోయిన వర్షం.. ఒకేరోజు కురిసింది. యుఎఇ, ఒమన్, పరిసర ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురుస్తు న్నాయి.ఇది క్లౌడ్ సీడింగ్ వల్లనా లేదా మరేదైనా ప్రకృతి వైపరీత్యమా..? అనే సందేహంలో ఉన్నారు శాస్త్రవేత్తలు. వరదల్లో మునిగిపోయిన ఈ ఎడారి దేశంలో హఠాత్తుగా ఏం జరిగిందో తెలియక జనాలు అయోమయంలో పడ్డారు.16-17 ఏప్రిల్ 2024న అక స్మాత్తుగా ఈ ఎడారి నగరం లో భారీ వర్షాలు మొదల య్యాయి. వర్షం ఆగడం లేదు. మెరుపులు ఉరు ములు బెంబేలెత్తించాయి.. చుట్టూ దట్టమైన చీకటి అలుముకుంది. కొద్దిసేపటికే ఆకస్మిక వరద మొదలైంది. విమానాశ్రయాలు, మెట్రో స్టేషన్లు, మాల్స్, రోడ్లు, వ్యాపార సంస్థల్లోకి వరద నీరు చేరింది. పాఠశాలలు మూతపడ్డాయి.దీనికి సంబంధించిన ఫోటో లు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవు తున్నాయి. దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్ర యంలో గత 24 గంటల్లో 160 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఇది సాధార ణంగా రెండేళ్లలో జరుగు తుంది.ఇది స్వతహాగా పెద్ద ప్రకృతి విపత్తు అంటున్నారు విశ్లేషకులు, పరిశోధకులు. క్లౌడ్ సీడింగ్ అంటే కృత్రిమ వర్షం వల్ల ఇలా జరిగిందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. దుబాయ్ సోమ, మంగళ వారాల్లో క్లౌడ్ సీడింగ్ కోసం విమానాలను నడిపింది. ఏదో తప్పు జరిగినట్లుంది.వాతావరణంలో అవస రమైన మార్పులు చేయడానికి టెక్నాలజీ పేరుతో మనుషులు చేసిన అజాగ్రత్త ప్రయత్నం ఇది. 15-16 తేదీల్లో అల్-ఐన్ విమానాశ్రయం నుంచి క్లౌడ్ సీడింగ్ విమానాలు వెళ్లా యని గల్ఫ్ స్టేట్ నేషనల్ సెంటర్ ఆఫ్ మెటీరియాలజీ తెలిపింది. గత రెండు రోజుల్లో ఈ విమానాలు ఏడుసార్లు ప్రయాణిం చాయి.క్లౌడ్ సీడింగ్ తప్పు జరిగినట్లు కనిపిస్తోంది.



# అర్వపల్లిలో క్యామ మల్లేష్ భారీ ర్యాలీని విజయవంతం చేయండి

## మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య



తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 18 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.... మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం...రేపు అనగా తేదీ 19 ఏప్రిల్ 2024 ఉదయం 10 గంటలకు భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మరియు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ప్రచారంలో పాల్గొంటారు అర్వపల్లి చౌరస్తా మొదలుకొని భువనగిరి నియోజకవర్గం వరకు ప్రచారం చేయడం జరుగుతుంది కావున తుంగతుర్తి నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు పార్టీ శ్రేణులు యువ నాయకులు ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు



## చింతలపల్లి లో బాలవికాస వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ఎల్కతుర్తి ఏప్రిల్ 18 జన సముద్రం న్యూస్హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి గ్రామంలో బాలవికాస వారి ఆధ్వర్యంలో ప్రతి వేసవికాలంలో ప్రజలకు దాహం తీర్చేందుకు ప్రతి సంవత్సరము చింతలపల్లి లో చలివేంద్రము ఏర్పాటు చేయడం జరిగినది గత నాలుగు సంవత్సరాల నుండి బాలవికాస వారి సహాయంతో చలివేంద్రము ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బాలవికాస సూపర్వైజర్ రమ సుజాత పద్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారుగ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు బాలవికాస వారికి ఎప్పుడూ రుణపడి ఉంటామని గ్రామ ప్రజలు తెలిపారు



## శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాని 25000 అందించిన కాట్నపల్లి ఎంపీటీసీ దంపతులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):కోనేరుపల్లి శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ పునః నిర్మాణం నిమిత్తం కీ.శే. కట్టెకోల రాజమ్మ చంద్రయ్య వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు అయినటువంటి కట్టెకోల లక్ష్మణ్ తార (ఎంపీటీసీ కాట్నపల్లి) దంపతులు 25000(ఇరువది అయిదు వేలు)విరాళం అందించినారు. వారిపై ఎల్లవేళల శ్రీ వేణుగోపాల స్వామి వారి కృపా కటాక్షములు ఉండాలని కోనేరుపల్లి శ్రీ వేణుగోపాల స్వామినీ దేవాలయ కమిటీ సభ్యులు కోరుకోవడం జరిగింది

# ఫుడ్ పాయిజనింగ్ తో విద్యార్థి మృతి

## భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన

## దళిత రత్న బుర్రి వెంకన్న



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్. :18భువనగిరి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కు బలైన విద్యార్థి మరణాన్ని హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలిలిబాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి కుటుంబం అన్ని రకాల ఆదుకోవాలి అని ప్రభుత్వానికి డిమాండ్ చేసిన దళితరత్న బుర్రి వెంకన్న.భువనగిరి గురుకులాల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా 16 .4 .2024 న హాస్పిటల్ లో మృత్యువుతో పోరాడి ప్రాణాలను కోల్పోయిన ఆరవ తరగతి విద్యార్థి చిన్న లచ్చి ప్రశాంత్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి న్యాయం చేయాలని ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర కమిటీ పక్షాన ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న బుర్రి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో కూలి నాలి చేసుకుని జీవనం కొనసాగిస్తున్నటువంటి వారి పిల్లలే గురుకులాలలో ఉండేటువంటి విద్యార్థులు కావున ఇలాంటి ఘటనలు జరుగుతుంటే ప్రభుత్వం ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ఏ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ అయినా కూడా విద్యార్థులు చనిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అట్టడుగు వర్గాల నుంచి బీద కుటుంబాలైనటువంటి వారి పిల్లలే ఈ హాస్టల్లో అధిక శాతం ఉంటారు .ఇలాంటి ఘటనలు జరుగుతుంటే తమ పిల్లలను హాస్టల్లో ఉంచాలా లేకపోతే ఇంటికి తీసుకెళ్లాల అని అయోమయం పరిస్థితిలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తూ పూర్తిస్థాయిలో తెలంగాణ హైకోర్టు సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి చనిపోయిన చిన్న లచ్చి ప్రశాంత్ కుటుంబానికి న్యాయం చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రశాంత్ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్ గ్రేషియా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించాలని, ప్రశాంత్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని మరణానికి కారణమైన సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని, ప్రభుత్వం రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రక్షాళన చేయాలని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కమిటీ పక్షాన ఆయన ప్రభుత్వానీ కీ విజ్ఞప్తి చేశారు




## ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ దాడిని తీవ్రంగా ఖండించాలి

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:18 దేవరకొండ: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ గుండాలు మద్యం మత్తులో ఎస్ఎఫ్ఐ నాయకులపై కత్తులతో దాడి నీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికలలో లెఫ్ట్ కూటమి విద్యార్థి సంఘం గెలుపొందిన నేపథ్యంలో జీర్ణించుకోలేక ఏబీవీపీ గుండాలు మద్యం మత్తులో దాడులకు దిగబడ్డారని విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఎండి లతీక్ అహ్మద్ యూనిట్ సెక్రటరీ కృప మరియా జార్జ్ తదితరులపై దాడి చేశారని, మహిళా సహచరులను ఏబీవీపీ గుండాలు దుర్భాషలాడారని, మహిళలని చూడకుండా భౌతికంగా దాడులకు పాల్పడ్డారని , కేవలం మూడు రోజుల ముందు వారు క్రియాశీల సభ్యుడు హర్షపై దాడి చేశారని, ఇప్పుడు వారు ఈ క్రూరమైన హింసకు పాల్పడ్డారని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ప్రశ్నించలేని వారు రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులపై దాడులు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ హింసను తీవ్రంగా ఖండిస్తు పోలీసులు సంబంధిత దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రామావత్ లక్ష్మణ్,ఆంజనేయులు, మనోహర్, సిద్ధార్థ,వంశీ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



## పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య నిజాభిషేకం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట అనుబంధ దేవాలయమైన పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో నిత్య నిజాభిషేకం ఘనంగా నిర్వహించారు.సుప్రభాత సేవ అనంతరం బిందెతీర్థంతో గర్భాలయ ప్రదక్షిణ నిర్వహించి,పంచామృతాలతో అభిషేకాలు,అర్చనలు నిర్వహించి మంగళ నిరాజనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చక బృందం భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలి

### కత్తి నాగబాబు బిఎస్ఎఫ్ఐ కోదాడ అధ్యక్షులు



జనసముద్రం న్యూస్ మునగాల ఏప్రిల్ 18 యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై మృతి చెందిన ఆరో తరగతి చదువుకునే విద్యార్థి ప్రశాంత్ కుటుంబాన్ని రాష్ట్రప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకో కోవాలని మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో బిఎస్ఎఫ్ఐ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి నాగబాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల గురుకుల పాఠశాలలో తరచూ ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించడం లేదని, ప్రభుత్వాధికారుల పర్యవేక్షణ లోపమే దీనికి కారణమని అన్నారు, మృతి చెందిన విద్యార్థి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలన్నారు.





## డీఎస్సీ అభ్యర్థులకు టీశాట్ గుడ్ న్యూస్

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 18 ఏప్రిల్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ (సంసిద్ధం) అయ్యే విద్యార్థుల కోసం టీశాట్ గుడ్ న్యూస్ చెప్పింది. సుమారు 11 వేల మంది నిరుద్యోగ విద్యార్థినీ, విద్యార్థులకు టీశాట్ ద్వారా ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11,062 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విధితమే. ఈనెల 18వ తేదీ నుండి 9 రోజులపాటు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ప్రత్యక్ష ప్రసారాలు ఉంటాయని టీశాట్ తెలిపింది.గణితం, సైన్స్, బయాలజీ, కెమిస్ట్రీ, ఇంగ్లీష్ తదితర సబ్జెక్టులపై టెలికాస్ట్ అయ్యే లైవ్ ప్రోగ్రాములు... మరుసటి రోజు విద్య ఛానల్ లో సాయంత్రం 6 గంటలకు రీటెలికాస్ట్ అవుతాయని వెల్లడించింది




## ఎన్నికల ప్రచారంలో బ్రహ్మా రెడ్డి కుటుంబ సభ్యులు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 18, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.

పట్టణంలోని 11, 25 వ వార్డుల నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా మాచర్ల నియోజకవర్గ తెదేపా ,జనసేన , బిజెపి టి.డి.పి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి జూలకంటి శోభారాణి కుమారుడు జూలకంటి నాగార్జునరెడ్డి వార్డులో పర్యటించారు. ప్రతి గడపకు వెళుతూ, ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరిస్తూ, వారి కుటుంబలో ఒకరిగా వారి కష్ట సుఖాలను తెలుసుకుంటూ గత ప్రభుత్వం చేసిన అరాచకాలు, చెత్త పై పన్ను వేసిన వైసిపి కి ఇక చెక్ పెట్టి సాగనంపుదాం అంటూ, టిడిపిని గెలిపించాలని అంటూ ప్రజల్లో ముందుకు సాగారు. మీ సహాయ సహాకారాలు ఓటు రూపంలో సైకిల్ గుర్తు కు వేసి బ్రహ్మానంద రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. ప్రచారంలో కొమెర దుర్గారావు ,చంద్రశేఖర్, వినోద్, లాల, కందే శివపార్వతి, శాంతి, అనురాధ, నాగలక్ష్మి, తెలుగుదేశం ,జనసేన ,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు .

## నేర నియంత్రణలో అధికారులు కఠినంగా వ్యవహరించాలి.విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

### రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18 ప్రతినిధి రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్ కీసర పోలీస్ స్టేషన్ అధికారులతో ఈ రోజు క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో కీసర స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, మరియు ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజిగిరి పద్మజ ఐపిఎస్, ఏసిపి నరేందర్ గౌడ్, కీసర పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# అత్యధిక మెజార్టీయే మా లక్ష్యం

### సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ది అందించిన ప్రభుత్వం మాది

### ఎన్నికల ప్రచారంలో తోట నరసింహం తనయుడు తోటరాంజీ

గోకవరం. జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18.రానున్న సార్వత్రిక ఎన్నికలలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని జగ్గంపేట వైఎస్ఆర్ పార్టీ ఇన్చార్జి తోట నరసింహం తనయుడు తోట రాంజీ పేర్కొన్నారు.గురువారం గోకవరం మండలం కామరాజుపేట ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు...ఈ సందర్భంగా తోట రాంజీ మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రతి గ్రామంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గడపలో లక్షలాది రూపాయలతో సంక్షేమ పథకాలను ఎవరికి ఏటువంటి లంచం ఇవ్వకుం డా నేరుగా లబ్ధిదారులకు మేలు చేకూర్చడం జరిగిందన్నారు.లక్షలాదిమందికి ఇళ్ల స్థలాలు పట్టాలు అందించడమే గాక పరిపాలన వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చి పేదవాడికి మంచి చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు..ప్రతి రంగంలోనూ తన ముద్ర కనపడేలా వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం,వైద్య రంగం, పర్యటక రంగాలలో అనేక మార్పులు తీసుకొచ్చి ప్రతి రంగం సర్వతోముఖాభివృద్ధి చెందాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు.కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం ఎన్నో ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ఇచ్చిన మాటకు అనుగుణంగా వాగ్దానాలను అమలు చేసిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అన్నారు..సీఎం జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే ధైర్యం లేక చంద్రబాబు నాయుడు



జనసేన,బీజేపీ పార్టీలతో పొత్తు పెట్టుకుని గెలుపే లక్ష్యంగా ముందుకు వస్తున్నాయని ప్రతిపక్షాల పార్టీల ఆశలు ఆవిరి అవకతప్పదన్నారు..2014 ఎన్నికలలో ఈ మూడు రాజకీయ పార్టీలు 650 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని దొరికిన మేర దోచుకునే సిద్ధాంతంతో ఆ పార్టీలు పనిచేశాయని,ప్రజా నమ్మకం కోల్పోయిన ఆ పార్టీలను రాబోయే ఎన్నికలలో కూడా ప్రజలు తిరస్కరించడం ఖాయమన్నారు.ప్రజలకు మంచి చేసిన పార్టీకి ప్రజలలో ఆదరణ ఎప్పుడు ఉంటుందని,రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నియోజక వర్గం లో గెలుపు కోసం ఆలోచించడం లేదని అత్యధిక మెజార్టీయే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుల అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# 60 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి టిడిపిలో చేరిక

### పార్టీ కండువాలతో స్వాగతం పలికిన జ్యోతుల నెహ్రూ

గోకవరం. జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 18 గోకవరం మండలం గుమ్మల్ల దొడ్డి గ్రామంలో గ్రామ టిడిపి అధ్యక్షులు నాగులపాటి నారాయణ కుమార్, బీసీ నాయకులు బొడ్డేటి శివాజీ, వేగి సత్తిబాబు ఆధ్వర్యంలో కొడతాల వారి కుటుంబాలు 60 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి నెహ్రూ పార్టీ కండువాలతో పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండే గుమ్మల్ల దొడ్డి గ్రామం నుంచి అనేకమంది వైసీపీ నుండి కూడా టిడిపిలోకి రావడం పార్టీ మరింత బలవంతో రేపు రాయబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తుందని మీ అందరి సహకారంతో జగ్గంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో మంగ రౌతు రామకృష్ణ,కన్నబాబు, దాసరి తమన్న దొర, ఘాజింగం సత్తిబాబు, జనపరెడ్డి సుబ్బారావు, అడపా భరత్,గుండా శివప్రసాద్, కోట సూరిబాబు,సత్యవతి, విడుదల



అర్జునరావు, పిల్ల అర్జున సారధి, ఉంగరాల గణేష్, బిజెపి నాయకులుమట్టా మంగరాజు, బత్తుల వెంకన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 18 జిల్లావ్యాప్తంగా ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు ప్రాధాన్యతపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు లిజిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఓటు హక్కు, ఓటు వేయడం ఒక సామాజిక బాధ్యత, వంద శాతం ఓటింగ్ తదితర ఓటరు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నవి. అందులో భాగంగా స్వీప్ నోడల్ అధికారి జినుగు.మరియన్న, ఆధ్వర్యంలో (తేదీ.18.04.2024) గురువారం నాడు... లిసీరోలు మండలంలోని పలు గ్రామాల్లో మరిపెడ, మహబూబాబాద్ పట్టణంల ..పలు ప్రాంతాలలో ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా త్వరలో అనగా తేదీ.13.05.202 (సోమవారం)నాడు జరిగే పోలింగ్ లో పండుగ వాతావరణం లో ఓటర్లందరూ పాల్గొని ఓటు హక్కును వినియోగిం చుకోవాలని విజ్ఞప్తి చేస్తూ పలు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వీరబాబు, తాసిల్దార్ శారద, పంచాయతీ సెక్రెటరీ, ఈజీఎస్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, జిల్లా పౌర సంబంధాల శాఖ సాంస్కృతిక సారథులు రవీందర్ గౌడ్, బండ వెంకన్న తో పాటు, వారి బృందం, స్థానిక మహిళా సంఘం సభ్యులు, పాల్గొన్నారు.




## భువనగిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మల్లేష్ కి బీ ఫామ్ అందజేసిన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంట్:తెలంగాణ భవన్ లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ “బీ” ఫామ్ మరియు 95 లక్షల చెక్ ను భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే కేటీఆర్,మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగం యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,చిలుమూర్తి లింగయ్య,ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి,మంచిరెడ్డి కిషన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి,కర్నే ప్రభాకర్,మాజీ తెలంగాణ ఫిష్ అండ్ గోట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్,రాష్ట్ర నాయకులు చెంగల్ వెంకట కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## రఘునందన్ రావు గెలుపు ఖాయం, బిజెపి మండల అధ్యక్షుడు, భికొండ రాములు

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 18, (పాపన్నపేట ) పాపన్నపేట మండల కేంద్రమైన పాపన్నపేటలో భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గెలుపు ఖాయమని పాపన్నపేట మండల బిజెపి అధ్యక్షుడు భికొండ రాములు అన్నారు మెదక్ పట్నం లో నిర్వహించనున్న నామినేషన్ ర్యాలీ కి బీజేపీ నాయకులు. కార్యకర్తలు పెద్ద ఎత్తున్న తరిలి వెళ్ళారు బీజేపీ అభ్యర్థి రఘునందన్ గెలుపు కాయమని దిమావ్యక్తం చేసారు



## జూలకంటి తరుపున ఎన్డీయే సభ్యుల నామినేషన్ దాఖలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 18, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, దుర్గి. నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తరుపున ఎన్డీయే కుటుంబ సభ్యులు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ సీనియర్ నాయకులు గర్నీ శ్రీనివాసరావు , బీజేపీ టౌన్ అధ్యక్షులు క్రాంతి కుమార్ , దుర్గి మండల బీజేపీ అధ్యక్షుడు రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేసిన పత్రాలను సమర్పించారు.